APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 40    ప్రకాశం, ఆదివారం    09- 11 - 2025    పేజీలు : 4    వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## నేషనల్ హైవే అధికారులపై కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** సింగరాయకొండ నుంచి కందుకూరు మీదుగా వెళ్లే 167బి జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు కనీస జాగ్రత్త చర్యలను తీసుకోవడం లేదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో శనివారం జరిగిన డిఆర్సి సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు ఎన్.ఎండి ఫరూక్ , జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ , ఆనం రామనారాయణ రెడ్డి , నెల్లూరు పార్లమెంటు సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు జిల్లా శాసనసభ్యులు ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు..

కందుకూరు నియోజవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను ఆయన ప్రస్తావించారు. 167 బి జాతీయ రహదారి ఏర్పాటైన తర్వాత గడచిన తొమ్మిది నెలల్లో 27 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయనఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మలుపులు, జంక్షన్ల వద్ద కనీస రోడ్డు భద్రతాచర్యలు తీసుకోకపోవడం వల్లే అంతమంది మృత్యువాత పడ్డారని సంబంధిత అధికారులపై మండిపడ్డారు. ప్రమాదాల నివారణకు అక్కడక్కడా రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేయించామని చెప్పారు. జాతీయ రహదారి మరీ ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదని అన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకముందే అధికారులు ముందస్తు చర్యలు తీసుకునేలా వారిని ఆదేశించాలని ఎమ్మెల్యే కలెక్టర్ హిమాన్షు శుక్లా ని కోరారు. ఇదే జాతీయ రహదారి నుంచి సిటిఆర్ఐ మీదుగా కందుకూరు పట్టణంలోకి వచ్చే రోడ్డును డబుల్ రోడ్డు గా విస్తరించేందుకు 8 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు మొదలవుతాయని తెలిపారు.సముద్ర తీర ప్రాంతంలోని మత్స్యకార గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్యను ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు సమావేశంలో గట్టిగా ప్రస్తావించారు . గతంలో మత్స్యకారులు అటవీ భూముల్లో కాలనీలు ఏర్పాటు చేసుకున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా ప్రస్తుతం అవే కాలనీల్లో కొత్తగా ఇల్లు నిర్మించుకునేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. అయితే స్థానిక రెవిన్యూ అధికారులు ఎన్ఓసి ఇచ్చేందుకు ఒప్పుకోవడం లేదని, దానివల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సదరు కాలనీలో ఇల్లు కట్టుకుపోయే వారికి ఎన్ఓసి ఇచ్చేలా రెవెన్యూ అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ అధికారుల పనితీరు సరిగా లేదని, పనుల కోసం ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు.గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ ద్వారా సోమశిల నుంచి 1.5 టీఎంసీల నీటిని రాళ్లపాడు రిజర్వాయర్ కు తీసుకువచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతో సహకరించారని ఆయన అన్నారు. కందుకూరు రైతుల తరపున ఎంపీ కి కృతజ్ఞతలను తెలియజేశారు.

## నీటి కేటాయింపులకు అధికారులు ప్రతిపాదనలను తయారు చేయాలి..


### మంత్రులు ఫరూక్, ఆనం రామ నారాయణ రెడ్డి

**నెల్లూరు, కంచర్ల మల్లికార్జునరావు రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**జిల్లాలో ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి ఈనెల 15వ తేదీ నుంచి సాగునీటిని విడుదల చేసేందు%శీ%కు ఐఎబి సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్ చక్రవర్తి, తూమాటి మాధవరావు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, కృష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో వ్యవసాయ అవసరాలు, తాగునీటి అవసరాలకు కేటాయించాల్సిన నీటి కేటాయింపులపై మంత్రులు చర్చించారు. రైతు సంఘాల నాయకులు, ప్రాజెక్టు కమిటీల సభ్యులుఅందరి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి చల్లనిచూపు చూడడంతో ఈ ఏడాది జిల్లాలోని జలశయాలు, చెరువులు, పంటకాలువల్లో పుష్కలంగా నీరు వుందన్నారు. సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవన్నారు. ఈ మేరకు జిల్లాలో 2025-2026 ఖరీఫ్ సాగుకు సంబంధించి సుమారు 5 లక్షల ఎకరాలకు 50టిఎంసీల నీటిని విడుదల చేసేందుకు, కండలేరు జలాశయం నుంచి నెల్లూరు, తిరుపతి జిల్లాలకు తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 2,23,333 ఎకరాలకు 22.333 టిఎంసీల నీటిని మొత్తం సుమారు 7.30 లక్షల ఎకరాలకు 73 టిఎంసీల నీటి కేటాయింపులు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, సభ్యులందరూ ఆమోదం తెలీపాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిపాదించారు. ఇందుకు అందరూ ఆమోదం తెలిపారు. ఈ మేరకు నీటి కేటాయింపులకు ఐఎబి సమావేశం ఆమోదించినట్లు ఇన్‌చార్జి మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. సోమశిల జలాశయం పరిధిలోని పెన్నార్‌డెల్టా, కనుపూరు కాలువ, కావలి కాలువ, జికెఎన్ కాలువ, దక్షిణకాలువలకు, కండలేరు జలాశయం పరిధిలోని తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కెఆర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్, యస్‌యస్‌జి కెనాల్ (నెల్లూరు,తిరుపతి)కు



సాగునీటి, తాగునీటి అవసరాల కోసం ఈనెల 15వ తేదీ నుంచి నీటిని విడుదల చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు. ఏ ఒక్కరైతుకు కూడా ఇబ్బందులు లేకుండా సాగునీటి కేటాయింపులను జరిపినట్లు చెప్పారు. తొలుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కనుపూరు కాలువ కింద ఆయకట్టును కచ్చితంగా లెక్కించి సాగునీటిని విడుదల చేయాలని సూచించారు. సోమశిల ఆఫ్రాన్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ లష్కర్లకు జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేయించాలని మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. గండిపాలెం ప్రాజెక్టు మెయింటె పట్టించుకోవడం లేదని, దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు జరిగేలా చూడాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఆయా నియోజకవర్గాల్లో పలు ఇరిగేషన్ మెయింటెనెన్స్ పనులు త్వరగా పూర్తి చేయించేందుకు చర్యలను తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ ఇన్‌చార్జి సిఇవో శ్రీధర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి, తెలుగుగంగప్రాజెక్టు ఎస్ఇ జికె సుబ్రహ్మణ్యం, అధికారులు పాల్గొన్నారు.



## 10 న డయల్ యువర్ కార్యక్రమము .. డి ఎం రాపూరి శ్రీనివాసులు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూర్ రూరల్,** డయల్ యువర్ డి ఎం కార్యక్రమము సోమవారం ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు జరుగుతుందనీ డిఎం రాపురి శ్రీనివాసులు తెలిపారు. డిపో అభివృద్ధికి ప్రయాణకులకు మెరుగైన సేవలను అందించుటకు తగు సూచనలు, సలహాలను అందిస్తామని చెప్పారు. 99 59 22 5698 చూసి తెలియజేయాలని ఆయన కోరారు.

## కార్తీక మాసం పూజలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగాశ్రీ మార్కండేయ స్వామి ఆలయంలోభక్తులు భక్తి భావంతో శనివారం ప్రత్యేక కార్యక్రమాలనునిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హారతులు, దీపారాధన నిర్వహించారు. తరువాత భోజన వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.భక్తులందరికీ ప్రేమతో, అర్పణతో భోజనాలు వడ్డించారు. ఆలయ కమిటీ సభ్యులు , సేవకులు కలిసివస్త్రాల పంపిణీకార్యక్రమంను నిర్వహించారు.అవసరమైన వారికి కొత్త వస్త్రాలను అందజేయడం ద్వారాసేవ భావనను మరింతగా పెంచారు.

## గృహ శంకుస్థాపన కార్యక్రమంలో.. దారపనేని




**పామూరు, నవంబర్ 8, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని దారపనేని కామేశ్వరరావు నూతనంగా గృహ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని దారపనేని కామేశ్వరరావు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి కృష్ణయ్య, మేస్త్రి దేవరకొండ చెన్నకేశవులు, కామేశ్వర రావు కుమారులు హరికృష్ణ, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## అద్దంకి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని

**పామూరు, నవంబర్ 8, క్రైం కౌంటర్** పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ లోని పోతవరం గ్రామ వాస్తవ్యులు అద్దంకి నాగమల్లేశ్వరరావు, కుమారుడు చిరంజీవి వివాహ వేడుకలు శనివారం పోతవరం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగరాజు దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కల గండి రిజర్వాయర్ మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, అద్దంకి నాగయ్య, అద్దంకి మల్లికార్జునరావు, మాల్యాద్రి, ప్రకాష్ రావు, కొండలరావు, ఇండ్ల చెరువు వెంకటేష్, అద్దంకి వారి కుటుంబ సభ్యులు, మన్నేపల్లి వారి కుటుంబ సభ్యులు, ఇండ్ల చెరువు వారి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# ఏపీలోని ఆ ఉద్యోగులకు సూపర్ న్యూస్.. ఫోటో కొట్టు, ప్రైజ్ పట్టు




ఏపీ ట్రాన్స్‌కో తమ ఉద్యోగులకు మంచి ఆఫర్ ఇచ్చింది. ఉద్యోగులకు ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తోంది ఏపీ ట్రాన్స్‌కో . ఈ పోటీలో గెలిచిన వారికి నగదు బహుమతి కూడా ఇవ్వనున్నారు. ట్రాన్స్‌కో కార్యకలాపాలను హైలెట్ చేయడానికి ఈ పోటీలు నిర్వహించాలని ఏపీ ట్రాన్స్‌కో నిర్ణయించింది. ఉద్యోగులలో సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాష్ట్రంలో నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు సిబ్బంది చేసే కృషిని గుర్తించడమే ఈ పోటీ ప్రధాన ఉద్దేశమని %ూ్రా% ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ వివరించారు.ఈ పోటీలో పాల్గొనేందుకు ఉద్యోగులతో పాటుగా.. సాధారణ ప్రజలకు కూడా అవకాశం కల్పించారు. ప్రజలకు సేవలు అందించడంలో ట్రాన్స్‌కో ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సిబ్బంది అంకితభావం, ఇన్నోవేషన్, సామర్థ్యం ప్రతిబింబించేలా ఫోటోలు తీసి పంపాలని ఏపీ ట్రాన్స్‌కో సూచించింది.

మరోవైపు ఈ పోటీలో పాల్గొనేవారు తమ ఫోటోలను %జూప్త్రశేశీఎశీత్‌వర్‌ఝజ్‌త్మిఅంఎశీ.స్త్రశీజ.అఅ% కు పంపాలని ఏపీ ట్రాన్స్‌కో కోరింది. అలాగే భవిష్యత్తులో %ూ్రా% ట్రాన్స్‌కో తమ ఫోటోలు ఉపయోగించుకునేందుకుతమకు ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొంటూ ఒక అంగీకార పత్రం కూడా పంపాలని కోరింది. విద్యుత్ మౌలిక సదుపాయాలు, సవాలుతో కూడిన పరిస్థితుల్లో పనిచేసే సిబ్బంది, 400 కెవి సబ్‌స్టేషన్లు, 220 కెవి సబ్‌స్టేషన్లు, 132 కెవి సబ్‌స్టేషన్లు, హాట్ లైన్లు వంటి ఇతివృత్తాలపై స్వయంగా తీసిన ఒరిజినల్ ఫోటోలను పంపించాలని ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూచించారు. డ్రోన్ షాట్‌లకు కూడా అనుమతి ఉందన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతికి రూ. 10,000, రెండవ బహుమతిగా రూ. 5,000, మూడవ బహుమతి కింద రూ. 3,000 నగదు బహుమతి లభిస్తుంది. అలాగే పాల్గొనే వారందరికీ కూడా పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందిస్తామని అధికారులు తెలిపారు.

మరోవైపు ఫోటోలు హై-రిజల్యూషన్ డిజిటల్ ఫార్మాట్ (%జీూజు+/ూచీ+%)లో ఉండాలని అధికారులు సూచించారు. అలాగే 300 %ణూ×% రిజల్యూషన్, 16:9 రేషియోతో ఉండాలని సూచించారు. పాల్గొనేవారు డిక్లరేషన్‌తో పాటు గరిష్టంగా రెండు ఛాయాచిత్రాలను సమర్పించవచ్చు. నవంబర్ 15 లోపు ఎంట్రీలను %జూప్త్రశేశీఎశీత్‌వర్‌ఝజ్‌త్మిఅంఎశీ.స్త్రశీజ.అఅ% కు పంపాలి, పాల్గొనేవారి చిరునామా, ఫోన్ నంబర్, ఈమెయిల్ %×ణ%తో పాటు పంపాలి. నవంబర్ 15 తర్వాత వచ్చిన వాటిని పరగణనలోకి తీసుకోమని అధికారులు తెలిపారు. ప్రత్యేక కమిటీ ఈ ఫోటోలను పరిశీలించి విజేతలను ఎంపిక చేస్తుంది. ఈ వివరాలను %ూ్రా% ట్రాన్స్‌కో వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.

# గూగుల్ తర్వాత విశాఖకు మరో శుభవార్త..

విశాఖవాసులకు త్వరలోనే మరో శుభవార్త అందనుంది. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. అయితే మరో అంతర్జాతీయ కంపెనీ ఇప్పుడు విశాఖకు రానుంది. విశాఖలో లులు షాపింగ్ మాల్ ఏర్పాటు కానుంది. లులూ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం విశాఖలో ఇప్పటికే భూమిని కూడా కేటాయించింది. అయితే ఈ నెలలోనే విశాఖలో లులు షాపింగ్ మాల్ నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నట్లు సమాచారం. నవంబర్ 14,15వ తేదీలలో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనుంది. ఈ సదస్సు సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు విశాఖలో లులూ మెగా షాపింగ్ మాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారంటూ వార్తలు వస్తున్నాయి.

లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ బీచ్ రోడ్డులోని హార్బర్ పార్క్‌లో ఏపీ ప్రభుత్వం భూమిని కేటాయించింది. 13.74 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఇందులో 13.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో లులు మెగా షాపింగ్ మాల్ నిర్మించనున్నారు. ఈ మెగా షాపింగ్ మాల్‌లో.. లులు సూపర్‌మార్కెట్, లులు కనెక్ట్, లులు ఫ్యాషన్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్, అమ్యూజ్‌మెంట్ పార్కు, 8 స్క్రీన్ల మల్టీప్లెక్స్, ఫుడ్ కోర్టు వంటివి ఏర్పాటు చేస్తారు. లులు మెగా షాపింగ్ మాల్ ఏర్పాటు వలన 5 వేల నుంచి 8 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. మరోవైపు విశాఖలో ఇప్పటికే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.

మరోవైపు విశాఖతో పాటుగా విజయవాడలోనూ లులు షాపింగ్ మాల్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం విజయవాడలో ఇప్పటికే భూమిని కూడా ప్రభుత్వం



గుర్తించింది. 4.15 ఎకరాల భూమిని లులు గ్రూపునకు కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఇందులో 2.23 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో లులు షాపింగ్ మాల్ ఏర్పాటు చేయనున్నారు. అయితే గుర్తించిన స్థలం ఆర్టీసీ పరిధిలో ఉండటంతో ఆర్టీసీ సంఘాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీకి ప్రత్యామ్నాయంగా మరోచోట స్థలాన్ని కేటాయించే ఆలోచన చేస్తున్నారు. అయితే విశాఖలో భూముల కేటాయింపుపై అభ్యంతరాలు లేకపోవటంతో.. లులు మెగా షాపింగ్ మాల్‌కు ఈ నెలలోనే చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరగవచ్చని పారిశ్రామిక వర్గాలు చెప్తున్నాయి.

# కూరగాయాలు మార్కెట్‌లో మండుతున్న ధరలు



**రెండున్నర నెలల నుంచి వర్షాలతోపాటు తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలు**

**బాగా తగ్గిపోయిన దిగుబడులు**

**కార్తీక మాసం కావడం మరింత పెరిగిన డిమాండ్**

**గత నెలతో పోలిస్తే రెట్టింపు అయిన ధరలు**

**'సెంచరీ' కొట్టిన చిక్కుడు, బీన్స్**

**కిలో రూ.60కిపైనే వంగ, బీర, బెండ, దొండ కాయలు, క్యారట్**

**కానరాని ఆకుకూరలు**

చోడవరం/ అనకాపల్లి టౌన్/ నర్సీపట్నం/ ఎలమంచిలి, నవంబరు 8 రెండున్నర నెలలపాటు తరచూ వర్షాలు కురవడంతోపాటు గత వారం సంభవించిన 'మొంథా' తుఫాన్‌తో కూరగాయ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరోవైపు కార్తీక మాసం కావడంతో కూరగాయల వినియోగం పెరిగింది. దీంతో ప్రస్తుతం కూరగాయ ధరలు చుక్కలను తాకుతున్నాయి. నెల రోజుల క్రితం ధరలతో పోలిస్తే... కొన్ని రకాల కూరగాయల రేట్లు వంద శాతం పెరిగాయి. దీంతో నెలవారీ కూరగాయ ఖర్చులు రెట్టింపు అయ్యాయని సామాన్య వినియోగదారులు వాపోతున్నారు.వాస్తవానికి ప్రతి ఏటా కార్తీక మాసం నుంచి కూరగాయల దిగుబడి పెరుగుతూ వుంటుంది. ఫిబ్రవరి వరకు అందుబాటు ధరల్లో వుంటాయి. కానీ ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు విభిన్నంగా వుండడంతో ఆ ప్రభావం కూరగాయల సాగుపై పడింది. ఖరీఫ్ సీజన్ ఆరంభంలో వర్షాలు సరిగా పడకపోవడంతో కూరగాయ పంటలు ఎండిపోవడం, లేదా దిగుబడి తగ్గడం జరిగింది. తరువాత ఆగస్టు మూడో వారం నుంచి తరచూ భారీ వర్షాలు కురుస్తుండడంతో కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. నవంబరు నుంచి కూరగాయల దిగుబడి వచ్చేలా రైతులు ఆగస్టు/ సెప్టెంబరు నెలల్లో విత్తనాలు వేయడం, నారు నాటడం వంటి పనులు చేస్తుంటారు. కానీ ఈ ఏడాది ఆయా నెలల్లో కుండపోతగా వర్షాలు పడడంతో కూరగాయ పంటలు వేయడానికి వాతావరణం అనుకూలించలేదు. దీంతో సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. వేసిన కూరగాయ పంటలు సైతం వర్షాల కారణంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఇటీవల సంభవించిన తుఫాన్ ప్రభావంతో కూరగాయ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పొలాలు ముంపునకు గురవడం, ఎక్కువ రోజులో నీరు నిల్వ వుండడంతో వంగ, బీర, బెండ, ఆనప, దోస, తదితర పంటల మొక్కలు చనిపోయి, ఎండిపోయాయి. ఫలితంగా కూరగాయ దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. ఆ ప్రభావం ఇప్పుడు వినియోగదారులపై పడింది. నెల రోజుల క్రితంతో పోల్చి చూస్తే ప్రస్తుతం అన్ని రకాల కూరగాయల ధరలు పెరిగిపోయాయి. జిల్లా ప్రజలు అధికంగా వినియోగించే బీర, బెండ, వంగ, దోస, దొండ, టమాటా, చిక్కుడు, బరబాటి, ఆనప, క్యాబేజీ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల రేట్లు మండిపోతున్నాయి. ఇవన్నీ కిలో రూ.40కి తక్కువ లేవు. చిక్కుడు, బీన్స్ 'సెంచరీ' కొట్టాయి. బీర, బెండ, వంకాయలు కిలో రూ.60కి అమ్ముతున్నారు. ఇక ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే క్యారెట్, బీట్‌రూట్ కిలో రూ.60కిపైనే వుంది. ఉల్లి, బంగాళాదుంపలు, టమాటా ధరలు ఒకింత స్థిరంగా వుండడం కొంత ఉపశమనం కలిగిస్తున్నది. కానరాని ఆకు కూరలుఆకు కూరలు చాలా సున్నితమైన పంటలు అధికవర్షాలను తట్టుకోలేవు. అదే విధంగా ఎక్కువ రోజులు వర్షం పడకపోయినా ఎండిపోతాయి. గత రెండున్నర నెలల నుంచి వర్షాలు అధికంగా కురుస్తుండడంతో ఆకు కూరల సాగు బాగాతగ్గిపోయింది. సాధారణంగా నవంబరు నుంచి ఆకు కూరలు మార్కెట్‌లో పుష్కలంగా లభిస్తాయి. దీంతో ధరలు తగ్గుతాయి. కానీ ఈ ఏడాది ఆగస్టు నుంచే ఆకు కూరల దిగుబడి తగ్గింది. సాధారణ ధరలతో పోలిస్తే రెట్టింపు అయ్యాయి. అయినాసరే నాణ్యమైన ఆకు కూరలు లభించడం లేదు. రూ.10కి లభించే తోట కూర/ గొంగూర కట్ట రూ.20కి అమ్ముతున్నారు. ఇక పాలకూర, చుక్కకూర, మెంతి కూర అయితే ఎక్కడా కనిపించడంలేదు.

అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం మార్కెట్‌లలో కూరగాయల ధరలు నెల రోజుల క్రితం, ప్రస్తుతం ఇలా ఉన్నాయి



# మొదటి దశలోనే గుర్తించగల పెద్ద పేగు క్యాన్సర్ సంకేతాలు

ప్రస్తుతం పెద్ద పేగు క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు చాలా మంది దీని బారిన పడుతున్నారు. ఇటీవల, యుక్త వయసులో కూడా పెద్ద పేగు క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోయినవారిని చూసి ఆరోగ్య నిపుణులు భయపడుతున్నారు.పెద్ద సమస్య ఏమిటంటే, దీని ప్రారంభ లక్షణాలు స్పష్టంగా కనిపించవు. అందుకే, క్యాన్సర్ ప్రాథమిక దశలోనే గుర్తించడం చాలా అవసరం.పెద్ద పేగు క్యాన్సర్‌ను కొలొరెక్టల్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు. ఇది ఎక్కువగా పెద్ద పేగు మరియు పురీషనాళంలో అభివృద్ధి చెందుతుంది. ఎక్కువగా 50 సంవత్సరాల పైవారిలో కనబడినప్పటికీ, ఈ మధ్యకాలంలో యువతలో కూడా కేసులు పెరుగుతున్నాయి. నిపుణుల , దీని ప్రధాన కారణం తప్పు ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు.గతంతో పోలిస్తే, పెద్ద పేగు క్యాన్సర్ కేసులు దాదాపు 3.2% పెరుగుతున్నాయి. అయితే, పెద్ద పేగు క్యాన్సర్ ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యమే.వైద్య నిపుణులు సూచించేది ఏమిటంటే: ఎలాంటి కారణం లేకుండా మలంలో ఎరుపు లేదా ముదురు రక్తం కనపడితే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇది పెద్ద పేగు క్యాన్సర్ యొక్క ప్రధాన లక్షణం. అలాగే, మల విసర్జనలో మార్పులు, ఎక్కువసార్లు టాయిలెట్‌కు వెళ్లాల్సి రావడం, పొత్తి కడుపులో నొప్పిఇవి కూడా లే.కొంతమంది రోగులు ఒక్కసారిగా బరువు తగ్గడం, మలవిసర్జన చేసినా కడుపు ఖాళీగా అనిపించకపోవడం, తీవ్రమైన అలసట, నీరసం, ఆకలి తగ్గిపోవడం, తిన్నా కూడా బరువు తగ్గడం వంటి సమస్యలు ఎదుర్కొంటారు. ఇవన్నీ కూడా పెద్ద పేగు క్యాన్సర్ సంకేతాలు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# విశాఖలో లగ్జరీ ఫీవర్

విశాఖలో జరగబోయే సీఐఐ సదస్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడానికి సిద్ధమవుతోంది. రెండు రోజులపాటు జరగబోయే ఈ సదస్సులో ఎలాంటి లోపాలు లేకుండా, విదేశాల నుంచి వచ్చే అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది.డెలిగేట్ల హోదాకు తగ్గ విధంగా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం విశాఖలోని ప్రముఖ హోటళ్లలో దాదాపు 1,200 గదులు బుక్ చేయబడగా, విదేశీ వ్యాపారవేత్తలు, అతిథుల రాకపోకల కోసం ఆధునిక వాహనాలు కూడా సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా సుమారు 40 లగ్జరీ కార్లు ం ఆడి, బీఎండబ్ల్యూ, బెంజ్ వాహనాలు ం ఈ సదస్సుకు వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సీఐఐ సదస్సు జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్వహిస్తున్న ఇది తొలి భారీ కార్యక్రమం కావడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తూ, అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటివరకు దాదాపు వెయ్యి మంది డెలిగేట్లు సదస్సుకు రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సంఖ్య 2,000కు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో పాటు 33 దేశాల వాణిజ్య మంత్రులు కూడా ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా వంటి దేశాల నుంచి వాణిజ్య మంత్రిత్వశాఖ బృందాలు పాల్గొననున్నాయి.సదస్సు ప్రారంభానికి ముందు రోజు, అంటే ఈ నెల 13న, నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నారు. నవంబర్ 14న సదస్సు ప్రారంభోత్సవానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తో పాటు మొత్తం మంత్రివర్గం రెండు రోజులపాటు విశాఖలోనే బస చేయనుంది.సదస్సు నిర్వహణ కోసం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఎనిమిది హాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి హాలులో డెలిగేట్ల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. రెండో హాలు కంపెనీలు, ప్రభుత్వ శాఖల స్టాళ్లకు కేటాయించబడింది. మూడో హాలులో డెలిగేట్ల భోజన ఏర్పాట్లు ఉంటాయి. నాలుగో హాలులో మూడు చిన్న హాళ్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ప్రతినిధులు మరియు డెలిగేట్ల మధ్య ముఖాముఖి సమావేశాలకు ఉపయోగించనున్నారు.ఐదో హాలులో ప్రధాన వేదికను 1,600 మంది కూర్చునేలా ఏర్పాటు చేశారు. ఆరో హాలులో సీఎం లాంజ్, భద్రతా సిబ్బందికి మరియు ఇతర అధికారులకు గదులు ఏర్పాటు చేయబడినాయి. ఏడో హాలులో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కోసం ప్రత్యేక లాంజ్ సిద్ధం చేశారు. ఎనిమిదో హాలును ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కి కేటాయించారు.మొత్తం మీద, ఈ సదస్సు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. ప్రభుత్వం ప్రతీ అంశంలోను అత్యంత జాగ్రత్తగా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు చేస్తోంది.



# బెల్ట్ తీస్తారట!

**తూర్పు, కోనసీమ ముందంజ**
**600 మద్యం దుకాణాలు**
**పలు చోట్ల ఎమ్మార్పీ కంటే ఎక్కువ**
**మందుబాబుల బేజారు**
**అయినా పట్టని అధికారులు**



సారాతో పాటు బెల్ట్ షాపుల్లో మద్యం విక్ర యాల్లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణ యిం చింది. గత శుక్రవారం రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సయిజ్ అధికారు లతో నవోదయం-2.0, బెల్ట్‌షాపుల పరిస్థితిపై సమీక్షించారు. ఎక్కడా ఒక్క బెల్ట్ షాపు ఉండ కూడదని ప్రభుత్వం నిర్ణయించి నట్టు ప్రకటిం చారు. దీంతో అధికారులు ఆరా తీసి కేసులు పెడుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తో పాటు కొవ్వూరు డివిజన్‌లో సుమారు 600 వరకు అధికారిక మద్యం షాపులు ఉన్నాయి. ఆయా షాపుల యజమానులే సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. కొంద రైతే ఆర్గనైజ్డ్‌గా బెల్ట్ షాపులు నిర్వహిస్తు న్నట్టు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు జరుగు తున్నాయి. నవోదయం 2.0లో భాగంగా ఎక్కడా సారా ,బెల్ట్ షాపులు ఉండకూడదని, నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరగాలని ప్రభుత్వం అధికారుల ను ఆదేశిం చింది.దీనిలో భాగంగా తూర్పుగోదావరి, అంబే ద్కర్ కోనసీమ జిల్లాల్లో సారాపై ఉక్కుపాదం మోపుతున్నారు. సారా అరికట్టడంలో కాకినాడ జిల్లా వెనుక బడి ఉంది. ఈ నెల 15వ తేదీ లోపు అక్కడ కూడా సారారహితంగా చేయ వలసి ఉందని ప్రభుత్వం ఆదేశించింది.ఈ నేప?థ్యంలోపూర్తిగా నిర్మూలించాలనే ల క్ష్యంతో ముందుకు వెళుతున్నారు.ఎక్సయిజ్ అధికారుల దూకుడు

మూడు జిల్లాల ఎక్సయిజ్ అధికారులు దూకుడు పెంచారు. బెల్ట్‌షాపులపై దాడులు ఆరంభించారు. ఏడాదిలోపులో వంద లాది బెల్ట్‌షాపులపై కేసులు పెట్టి నట్టు తూర్పుగోదావరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ లావణ్య తెలిపారు. రాజమండ్రి సౌత్ స్టేషన్ పరిధిలో కేవలం పది రోజుల్లో 8 షాపులపై కేసులు పెట్టి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అధికార మద్యం షాపుల నిర్వాహకుల వాదన వేరేగా ఉంది. తమకు ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 20 శాతం కమీషన్ ఇవ్వడంలేదని, కేవలం 13.5 శాతం మాత్రమే ఇస్తుండడంతో నష్టాల్లో మునిగిపోయామనే వాదన వినిపిస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా మద్యం వ్యాపారాలు ఇటీవల ఒక మీటింగ్ పెట్టి 15 రోజుల్లో తమ సమ స్యలు పరిష్కరించకపోతే తాము షాపులు నిర్వహించలేమని అల్టిమేటం ఇచ్చారు..

# వాట్సాప్ మోసం

**రూ.2 వేలు కడితే.. రూ.18,500 ఇస్తామని మెసేజ్‌లు**
**జిల్లాలోని వివిధ వర్గాలు టార్గెట్‌గా గ్రూపులో యాడింగ్**
**పంథా మారుస్తున్న సైబర్ నేరగాళ్లు**
**తక్కువ మొత్తాలే టార్గెట్‌గా నయా మోసాలు**
**పోలీసులు సుమోటాగా స్వీకరించాలనే డిమాండ్**

ఓ ట్రస్ట్ పేరిట వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేసి, ఆఫర్ పేరుచెప్పి 'రూ.2 వేలు కట్టండి.. రూ.18,500 మీ ఖాతాలో జమ చేస్తాం..' అంటూ కేటుగాళ్లు అమాయకులకు ఎర వేస్తున్నారు. విజయవాడతో పాటు జిల్లావ్యాప్తంగా మహిళలు, అధికారులు, జర్నలిస్టులు, డాక్టర్లు, పోలీసులు, విద్యార్థులు ఇలా వివిధ వర్గాలను లక్ష్యంగా చేసుకుని వారికి తెలియకుండానే వాట్సాప్ గ్రూపులో యాడ్ చేస్తున్నారు. గ్రూప్ అడ్మిన్లుగా ఇమోతి, లవ్ అనే పేర్లతో పాటు మరో వ్యక్తి ఉంటున్నారు. మిగతా సభ్యులు చాటింగ్ చేయకుండా లాక్ చేసి, ఈ రూ.2 వేల ఆఫర్ వివరాలు అందులో పోస్టు చేస్తున్నారు. అంతేకాదు.. కొంతమందికి రూ.18,500 చెల్లించామంటూ స్క్రీన్‌షాట్స్ పెడుతున్నారు. ఆఫర్ బాగుందంటూ పోలీసుల పేరుతో మెసేజ్‌లు పెట్టిస్తున్నారు. ఈ అవకాశం ఆరుగురికి మాత్రమే, నలుగురికి మాత్రమేనంటూ ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా జిల్లాలో ఎంతమంది మోసపోయారో తెలియని పరిస్థితి. సైబర్ పోలీసులు సుమోటోగా తీసుకుని కేటుగాళ్ల మోసాలకు కళ్లెం వేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. గతంలో ఇలాగే.. గతంలో.. 'బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం. మీ ఏటీఎం పిన్ నంబరు గడువు అయిపోయింది. మీ పిన్ నంబరు చెప్పండి లేదా ఏటీఎం కార్డుపై ఉన్న 10 అంకెలు చెప్పండి.' అని కాల్ చేసి మోసం చేసిన ఉదంతాలు జరిగాయి. ఇలా మాయమాటలు చెప్పి బ్యాంక్ ఖాతాల్లో డబ్బు మాయం చేసేవారు. ఖాతాదారులు మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించేవారు. కానీ బాధితులకు న్యాయం మాత్రం జరిగేది కాదు. కాగా, ఇలాంటి సైబర్ నేరాలపై పోలీసులు, బ్యాంక్ అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించడంతో చాలామంది మేలుకున్నారు.

# మూడేళ్లుగా పులిచెర్ల మండలాన్ని వీడని ఏనుగుల మంద

కల్లూరు, నవంబరు 8 :అన్నదాతలను గజరాజులు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. పంటలపై దాడులు చేస్తూ వారి కష్టాన్ని పొట్టనబెట్టుకుంటున్నాయి. పలమనేరు కౌండిన్య అటవీ ప్రాంతం నుంచి మూడేళ్ల కిత్రం పులిచెర్ల మండలంలోకి చేరుకున్న ఏనుగుల మంద కొన్నాళ్ల పాటు అప్పుడప్పుడూ వచ్చి పంటలను ధ్వంసం చేసి పోయేవి. అయితే ఆరు నెలలుగా మండలంలోనే తిష్ఠ వేసిన ఏనుగుల మంద రోజూ పంటలను ధ్వంసం చేయడం పనిగా పెట్టుకున్నాయి.మండల సరిహద్దులో ఉన్న అటవీ ప్రాంతాలు నివాసానికి అనువుగా ఉండడంతో పగలంతా అడవిలో ఉ ంటూ రాత్రి వేళ పొలాల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. అటవీ సరిహద్దు ప్రాంతాలైన చల్లావారిపల్లి, పాతపేట, కల్లూరు, పాళెం, దేవళంపేట, కమ్మపల్లి, గడ్డంవారిపల్లి, మంగళంపేట, ఎల్లంకివారిపల్లి, కావేటిగారిపల్లి పంచాయతీల్లో పంటలు ఏనుగుల దాడుల్లో దెబ్బతింటున్నాయి.మండలంలో మామిడి,టమోటా పంటలను రైతులు ఎక్కువగా పండిస్తారు. ఏనుగుల మంద మామిడిచెట్ల కొమ్మలను విరిచేస్తూ టమోటా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. ముప్పై ఏళ్ల వయసున్న కొబ్బరిచెట్లను సైతం కూకటివేళ్లతో పెకలిస్తున్నాయి. ఇక వరి, అరటి, కూరగాయల పంటలనూ నాశనం చేస్తున్నాయి.అసలే సేద్యం గిట్టుబాటు కాక ఇబ్బంది పడుతున్న రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను చేతికొచ్చే సమయంలో ఏనుగుల గుంపు ధ్వంసం చేస్తుండటంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. మండలంలో ఇప్పటికే గజదాడుల్లో 225 హెక్టార్ల వరి, 110 హెక్టార్ల టమోటా, 200 హెక్టార్ల మామిడిపంటలు దెబ్బతిన్నాయి. దీనికితోడు సుమారు 600 కొబ్బరిచెట్లను ఏనుగుల గుంపు కూకటివేళ్లతో పెకలించాయి. పంటలపై ఏనుగుల దాడులతో తీవ్రంగా నష్ట పోతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు నిట్టూర్పు విడుస్తున్నారు. మండలాన్ని ఏనుగులు వదిలివెళతాయన్న నమ్మకం సన్నగిల్లుతుండడంతో సేద్యంపైనే ఆశలు వదులుకుంటున్నారు.

తూతూమంత్రంగా పరిహారం



గజదాడుల్లో పంటలను కోల్పోతున్న తమకు అటవీశాఖ తూతూమంత్రంగా పరిహారం చెలిస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పొలాల వద్దకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్న అటవీశాఖ అధికారులు సరిగా పంట నష్టాన్ని లెక్కకట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధిత రైతుల్లో 30శాతం మందికి మాత్రమే నష్ట పరిహారం అందుతోందంటున్నారు.వారికి కూడా పంటల సాగుకు చేస్తున్న ఖర్చులో పదిశాతం కూడా పరిహారంగా ఇవ్వడం లేదంటున్నారు. మిగిలిన రైతులు పరిహారం కోసం కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి ఫలితం లేకపోవడంతో దరఖాస్తు చేసుకోవడమే మానేశామంటున్నారు. ఏనుగుల మంద కట్టడికి ఇటీవల కుంకీ ఏనుగులను పలమనేరుకు తీసుకురావడంతో ఆశలు చిగురించాయని, అయితే కుంకీ ఆపరేషన్‌కు పరిస్థితులు అనుకూలించడం లేదని డీఎఫ్‌వో సుబ్బరాజు చెప్పడంతో ఆ ఆశ కూడా నిరాశగానే మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉన్నారా..సార్! సిబ్బందిపై పొలిటికల్ ఎఫెక్ట్

**ఊహూ అంటే ట్రాన్స్‌ఫర్ నలిగిపోతున్న అధికారులు**
**కుదురుకునే లోపే సీటు కదలిక ఆ రెండు స్టేషన్లలో ఇదీ తీరు**
**6 నెలలు తిరగకముందే మళ్లీ నేడో,రేపో బదిలీల బంతాట**




జిల్లాలో అబ్కారీ అధికారులు, సిబ్బంది పరి స్థితి అడకత్తెరలో పోకచెక్క మాదిరిగా తయా రైంది. కరవమంటే కప్పకు కోపం విడవ మంటే పాముకు కోపం అన్నట్టుగా విధులు ఉండ డంతో నెట్టుకురావడం కష్టమవుతోందని అంటు న్నారు.రాజకీయ నాయకులు చల్లుకుంటున్న బురద తమ యూనిఫాంకి రాస్తుండడం.. వాటి ని ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసు కొని కుర్చీలో కుదుటపడేలోపుగానే బదిలీ అంటూ కదుపుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు.

బదిలీ భయం...

బదిలీ అంటే ఉద్యోగితో పాటు కుటుంబం కదలాల్సి ఉంటుంది.ఈ క్రమంలో పిల్లల చదు వులు, ఇంట్లో వృద్ధులైన, అనారోగ్యంతో ఉన్న కుటుంబీకుల విషయంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎక్సయిజ్ శాఖను వైసీపీ ప్రభుత్వం ఎస్ఈబీ అంటూ ఓ కొత్త పదాన్ని సృష్టించి దానిలో కలిపేసింది. కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత అబ్కారీ శాఖకు మళ్లీ ఆయువు పోసింది. అప్పటి వరకూ పొరుగు గొడుగులో అంతర్మథనంతో విధులు నెట్టుకొ చ్చిన అధికారులు, సిబ్బంది హమ్మయ్య అనుకు న్నారు.కానీ జిల్లా కేంద్రం రాజమహేంద్రవ రం సిటీ, రూరల్‌కి సంబంధించి ఇంకా కుదురు కోలేదు. రాజకీయ నాయకుల ఎత్తుగడల్లో అధి కారులను పావులుగా చేస్తున్నారు. మరో వైపు మద్యం వ్యాపారుల వైరాల్లోకి అబ్కారీ శాఖను లాగుతున్నారు. దీంతో నిఘా వర్గాలు కూపీ లాగడం ఆరంభించాయి. మరో వైపు ఏసీబీ అధికారులు ఓ వ్యాపారి వద్దకు వెళ్లి వివరాలు సేకరించే ప్రయత్నం చేశారని సమాచారం. ఈ క్రమంలో సిటీ, రూరల్‌కి సంబంధిం చిన నార్త్,సౌత్ స్టేషన్ల లో మొత్తం సిబ్బందిని బదిలీ చేయాలని ఉన్నతాధికారులు భావించారు.

ఆ రెండూ స్టేషన్లలో సమస్యలే..


సాధారణంగా ఎవరిపై అయినా ఆరోపణ వస్తే.. అది రుజువు అయితే వారిపై చర్యలకు ఉపక్రమించడం రివాజు. కానీ జిల్లా కేంద్రంలో మాత్రం రెండు స్టేషన్లనూ అతలాకుతలం చేసే స్తున్నారు. ఈ ఏడాది మే నెలలో కానిస్టేబుల్ దగ్గర నుంచీ సీఐల వరకూ మొత్తం సిబ్బందిని బదిలీ చేశారు. రెండు స్టేషన్లకు రెగ్యులర్ సీఐ, ఎస్ఐలను ఇవ్వలేదు. సిబ్బంది పూర్తి స్థాయిలో లేరు. సౌత్ స్టేషన్‌కి రెండు నెలల కిందట ఆల మూరు సీఐ ని ఇన్‌చార్జిగా నియమించారు. ఓ ఎస్ఐని తర్వాత ఇచ్చారు. పక్షం కిందట ఆయ నను మళ్లీ ఆలమూరు పంపేసి స్టేషను బాధ్య తలు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌లోని ఓ ఇన్‌స్పెక్ట ర్‌కి అప్పజెప్పారు. నార్త్ స్టేషనుకు రెగ్యులర్ సీఐ లేరు. ఇప్పటికీ జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐతోనే అదనపు విధులు నిర్వర్తింపజేస్తున్నారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న రంపచోడవరం ఎస్ ఐని ఓ నెల కిందట ఈ స్టేషను విధులు చూడాలని పంపించారు. అధికారులు, సిబ్బంది పరిస్థితి ఇలా అస్తవ్యస్తంగా ఉంది.

మళ్లీ బదిలీనా!

ఇప్పుడు ఆరు నెలలు తిరక్కుండానే మళ్లీ వీళ్లందరినీ బదిలీ చేస్తారని తెలుస్తోంది. నేడో, రేపో ఆదేశాలు వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో అధికారులు, సిబ్బంది ఆవేదన చెందుతు న్నారు.ఇలా ఆరోపణలు వస్తే అలా అందరినీ బాధ్యులను చేయ డం ఎంత వరకూ సమంజసమనే ప్రశ్న వినవస్తోంది. బదిలీ ఉత్తర్వుల్లో 'పరిపాలన సౌలభ్యం', 'తర్వాతి ఉత్తర్వులు అందే వరకూ' అని మాత్రమే స్పష్టం చేస్తున్నారు.ఇలా గంప గుత్తగా బదిలీలపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మళ్లీ కొత్తగా వచ్చే అధి కారి సీటులో టవల్ సర్దుకొనేలోపే ఉ ంటారో వెళ్లిపో తారో తెలియని పరిస్థితి నడుస్తోంది. దీంతో ఎన్ ఫోర్స్‌మెంట్‌పై ప్రతి కూల ప్రభావం పడుతోంది. మరోవైపు అధికా రులకు బెది రిం పు మెసేజ్ పంపే స్థాయికి పలువురు వ్యాపా రులు తెగించారు. కోర్టు కేసులూ, వివరణలు ఇచ్చుకోవడం ఉద్యోగులకు నిత్యకృత్యమైపోయిం ది.ఈ గలాటా తట్టుకోలేక ఇక్కడి నుంచి వెళ్లిపోతామని కొందరు అంటుం టే.. కొత్త వారు రావడానికి ఇష్టపడడం లేదు. మొత్తానికి రాజకీయ నాయకుల చేష్టలు, మద్యం వ్యాపారుల గొడ వలు జిల్లాలోని అబ్కారీని రోడ్డుకీడుస్తున్నాయి. నాయకులను, మద్యం వ్యాపా రులను గాడిలో పెట్టకపోతే అబ్కారీలో విధులకు తూర్పు తిరిగి వెతుక్కోవాల్సిందే!.

# ఓ పెద్దాయన పైసలు కింద పడ్డాయ్.. నీవేనా అడిగారు.

బ్యాంకుల దగ్గర డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చిన వృద్ధులు, మహిళలే టార్గెట్‌గా ప్లాన్ వేసి డబ్బులు దోచుకెళుతున్న ముఠాలు ఎక్కువవుతున్నాయి. లక్షల రూపాయల డబ్బులు బ్యాంకు నుంచి డ్రా చేసుకుని బయటకు వచ్చే వారిని ఏమార్చి చోరీలకు పాల్పడుతున్నారు కేటుగాళ్లు%®™% వంద, ఐదు వందల నోట్లు కిందపడేసి ఇవి మీ డబ్బేనా, అంటూ మాయమాటలు చెప్పి లక్షలు కొట్టేస్తున్నారు%®™% సరిగ్గా ఇలాంటి ఘటనే బాపట్ల జిల్లా ఇంకొల్లులో చోటు చేసుకుంది. కేటుగాళ్ల మాటలకు బలైన ఓ పెద్దాయన 3.90 లక్షల డబ్బులు పోగొట్టుకుని లబోదిబోమంటున్నాడు పోలీసులను ఆశ్రయించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. బాపట్ల జిల్లా ఇంకొల్లుకు చెందిన 75 ఏళ్ల వృద్ధుడు చిలంకూరి కాంతయ్య ఇంకొల్లులోని బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తాను తాకట్టు పెట్టుకున్న బంగారు నగలను విడిపించుకోవాలని వచ్చాడు. అందుకు బ్యాంకులో కట్టాల్సిన 3 లక్షల 90 వేల రూపాయలు తీసుకుని బ్యాంకులోకి వెళ్లాడు%®™% బ్యాంకు అధికారులు మరో 10 వేల రూపాయలు వడ్డీ అయిందని, మొత్తం 4 లక్షల రూపాయలు చెల్లించాలని సూచించారు. దీంతో మరో 10 వేల రూపాయలు ఇంటికి వెళ్లి తీసుకురావడానికి తన సైకిల్‌పై బయలుదేరేందుకు సిద్ధమయ్యాడు. తన వెంట తీసుకొచ్చిన 3 లక్షల 90 వేల రూపాయల డబ్బులను సైకిల్ వెనుక ఉన్న క్యారేజ్‌పై పెట్టుకుని బయలుదేరాడు. తన ఇంటి ముందుకు వెళ్లేసరికి.. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ బైక్‌పై వెనుక నుంచి వచ్చి అతనిని




ఏమార్చి 2 వంద రూపాయల నోట్లు అతని ముందు పడవేశారు. పెద్దాయన ఈ డబ్బు మీదేనా అంటూ మభ్యపెట్టారు%®™% కిందపడ్డ వంద రూపాయల నోట్లను చూసిన కాంతయ్య వాటిని తీసుకునే పనిలో ఉండగా సైకిల్ వెనుక క్యారేజ్‌పై పెట్టిన 3 లక్షల 90 వేల రూపాయలు ఉన్న ఎర్ర కవర్‌ను తీసుకుని పరారయ్యారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన కాంతయ్య లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించాడు%®™% కాంతయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సినిమా



## లైఫ్ ఎవరికీ సాఫీగా ఉండదు అంటూ

యాంకర్ సుమ.. ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు. తన వాక్చాతుర్యంతో బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా.. రియాల్టీ షోస్ చేస్తూ టాప్ యాంకర్?గా కొనసాగుతుంది. యాంకర్ గానే కాదు సినిమాల్లోనూ నటిస్తూ మెప్పిస్తున్నారు సుమ. సుమ ఆమె భర్త రాజీవ్ కనకాల ఎంతో అన్యోన్యంగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కరోనా సమయంలో ఈ ఇద్దరి బంధంపై రూమర్స్ వచ్చాయి.. సుమ , రాజీవ్ విడిపోతున్నారంటూ.. వేర్వేరు ఇళ్లలో ఉంటున్నారని గాసిప్స్ వచ్చాయి. దీని పై గతంలోనే సుమ క్లారిటీ ఇచ్చారు. తాజాగా మరోసారి సుమ విడాకులు అంటూ వస్తున్న వార్తల పై స్పందించారు. తాజాగా ఓ పాడ్ క్యాస్ట్ లో పాల్గొన్న సుమ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన జీవితంలో జరిగిన ఎన్నో సంఘటనల గురించి సుమ మాట్లాడారు.సుమ మాట్లాడుతూ.. తనకు వచ్చే కలలు నిజం అవుతాయని తెలిపారు. నాకు వచ్చే కలలు నిజం అవుతాయి.. ఒకసారి మేం గుడికి వెళ్లినట్లు కల వచ్చింది. ఆతర్వాతి రోజు అనుకోకుండా అదే గుడికి వెళ్లాం.. ఆ తర్వాత విమానం కూలినట్లు కల వచ్చింది. ఆ కల నిజం అవుతుందేమోనని చాలా రోజులు విమానం ఎక్కాలంటే భయపడిపోయాను అని తెలిపింది సుమ. ఒకసారి రాజీవ్‌కు షూటింగ్‌లో యాక్సిడెంట్ అయ్యిందని. ఆ ప్రమాదంలో తన కాలు విరిగినట్లు కల వచ్చింది. అప్పట్లో ఫోన్‌లు లేవు.. ల్యాండ్‌లైన్‌లో మాట్లాడాలి. రాజీవ్ ఆ టైంలో తలకోనలో ఒక సినిమా షూటింగ్‌లో ఉన్నాడు. ఒక రోజంతా రాజీవ్ తో మాట్లాడటం కుదరలేదు.. నాకు భయం వేసింది. తర్వాత ఫోన్ చేసినప్పుడు 'నువ్వు బానే ఉన్నావా?' అని అడిగితే.. 'ఎందుకు అలా అడుగుతున్నావు?' అన్నాడు. నాకు ఇలా ఓ కల వచ్చింది అని చెబితే.. 'నిజంగానే నాకు కాలు విరిగింది. షూటింగ్‌లో నేను డ్రైవ్ చేస్తున్న కారు చెట్టుని ఢీకొట్టింది. నా కాలు విరిగింది అని చెప్పాడు. దాంతో నేను అక్కడికి వెళ్లి రాజీవ్ ను హాస్పటల్ లో చేర్పించా.. అని చెప్పారు సుమ.

అలాగే విడాకుల రూమర్స్ పై కూడా సుమ మాట్లాడారు.. మా పెళ్లి జరిగి 25 సంవత్సరాలు అవుతోంది. ఒక రిలేషన్ లో ఎన్నో అప్ అండ్ డౌన్స్ ఉంటాయి. రాజీవ్ కెరీర్, నా కెరీర్, పిల్లలు, పేరెంట్స్.. ఇలా అందరిని చూసుకుంటాను. మరో వైపు నా కెరీర్ ను కూడా బ్యాలెన్స్ చేసుకోవాలి. ఇలాంటి సమయంలో ఏదో ఒక విషయం పై మనస్పర్థలు రావడం సహజం. లైఫ్ ఎవరికీ సాఫీగా ఉండదు. ఇది ఒక రోలర్‌కోస్టర్ లాంటిది. ఒక టైంలో నేను రాజీవ్‌తో ఉండడం లేదని, విడాకులు తీసుకున్నానని కూడా రాసేశారు. మేమిద్దరం కలిసి రీల్స్ చేస్తూ వీడియోలు పోస్ట్ చేసినా కూడా 'ఏంటి మీరు ఇంకా కలిసే ఉన్నారా?, విడిపోలేదా?' అని కామెంట్స్ పెట్టారు. వాటిని ఇప్పుడు పట్టించుకోవట్లేదు అంటూ చెప్పుకొచ్చారు సుమ. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.





## ఈ ప్రాబ్లమ్స్‌ని కోరి తెచ్చుకున్నట్లే..

తేనె ఆరోగ్యానికి ఒక వరం లాంటిది. తేనె శరీరానికి చాలా ప్రయోజనకరమైన ఆహారం. ఆయుర్వేదంలో తేనెను ఔషధంగా ఉపయోగిస్తారు. యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల, తేనె మన శరీరాలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఊబకాయాన్ని తగ్గించడం నుండి గొంతు నొప్పిని నయం చేయడం వరకు ప్రతిదానికీ దీనిని విస్తృతంగా ఉపయోగిస్తారు. తేనెలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఎంజైమ్‌లు, అమైనో ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇది అనేక పోషకాలను కూడా కలిగి ఉంటుంది. కానీ, ఈ సహజ పదార్థం అయిన తేనెను కూడా అతిగా తీసుకోవడం శరీరానికి మేలు కంటే ముప్పే ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరిగే అవకాశాలు పెరుగుతాయి. ఎందుకంటే తేనెలో ఉండే చక్కెర, కార్బోహైడ్రేట్లు శరీరంలో కేలరీలను పెంచుతాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది.

తేనె వేడెక్కించే ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ప్రతిదానిలోనూ చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగించడం వల్ల మీ జీర్ణక్రియ దెబ్బతింటుంది. మీ జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు నొప్పికి దారితీస్తుంది. మలబద్ధకం, ఉబ్బరం పెరుగుతుంది.మీరు తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటుంటే, అది మీ రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ నోటి ఆరోగ్యానికి హాని కలుగుతుంది. తేనె మీ దంతాలకు అంటుకుంటుంది. దీని వలన దంతాల నొప్పులు, చిగుళ్ళు వాపు, పుండ్లు ఏర్పడతాయి. తేనెను తీసుకునే ముందు ఎల్లప్పుడూ మీ దంతాలను బ్రష్ చేసుకోండి.

సెలెరీలోని యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. అయితే దీనిని అధికంగా తీసుకోవడం వల్ల రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. ఇది వాంతులు, విరేచనాలు, ఉబ్బరం వంటి అలెర్జీ ప్రతిచర్యలకు కూడా కారణమవుతుంది.



## లైట్ తీసుకున్నారో మీ బాడి షెడ్డుకే!

మెంతులు ఆరోగ్యానికి ఒక వరం. వీటిని శతాబ్దాలుగా ఇంటి చిట్కాలలో ఉపయోగిస్తున్నారు. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అందుకే చాలా మంది దీనిని తమ దినచర్యలో భాగంగా చేసుకున్నారు. కానీ మెంతి నీరు అందరికీ ప్రయోజనకరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది కొన్ని వ్యాధులతో బాధపడేవారికి హానికరం కావచ్చుని చెబుతున్నారు. అది తెలుసుకోకుండా వారు మొంతు నీరు తాగడం ప్రారంభిస్తే, అది మీ ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.గర్భిణీ స్త్రీలు

గర్భధారణ ప్రారంభ లేదా మధ్య నెలల్లో మెంతి నీరు తాగడం ప్రమాదకరం. మెంతి నీటిని ఎక్కువగా తాగడం వల్ల అకాల ప్రసవం లేదా గర్భస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. ఇది గ్యాస్, వికారం లేదా కడుపు నొప్పికి కూడా కారణమవుతుంది. అందువల్ల, గర్భిణీ స్త్రీలు దీనిని తాగకుండా ఉండాలి.

థైరాయిడ్ రోగులు

కొన్ని అధ్యయనాల ప్రకారం, మెంతులలోని సమ్మేళనాలు థైరాయిడ్ హార్మోన్ పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. ఇది థైరాయిడ్ పనితీరుకు అవసరమైన అయోడిన్, శోషణను కూడా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, థైరాయిడ్ రోగులు మెంతి నీటిని త్రాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

కడుపు సమస్యలు ఉన్న వ్యక్తులు

మెంతుల్లో ఫైబర్, సాపోనిన్లు అధికంగా ఉంటాయి. ఇది కొంతమందిలో గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు లేదా తిమ్మిరికి కారణమవుతుంది, ముఖ్యంగా ఖాళీ కడుపుతో తీసుకుంటే. మీకు %×దీూ% (ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్), ఆమ్లత్వం లేదా జీర్ణ సమస్యలు ఉంటే, మెంతి నీటిని నివారించండి లేదా చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి.

## క్లారిటీ ఇచ్చిన కెప్టెన్ సూర్యకుమార్

భారత యువ క్రికెటర్ సంజు శాంసన్ టీ20 జట్టుకు దూరం కానున్నాడా అనే ప్రశ్న పెద్ద చర్చకు దారితీస్తోంది. ఆస్ట్రేలియాపై జరుగుతున్న టీ20 సిరీస్‌లో మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగానే సంజు శాంసన్‌కు చివరి రెండు మ్యాచ్‌లలో (నాలుగో, ఐదో టీ20) అవకాశం దక్కలేదు. మూడో టీ20లో కేవలం 2 పరుగులకే అవుట్ అయిన తర్వాత, శాంసన్‌ను పక్కన పెట్టడంపై ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ లైనప్‌పై చేసిన కీలక వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.మాజీ భారత క్రికెటర్ మహ్మద్ కైఫ్ అంచనా వేసినట్లుగా, సంజు శాంసన్‌కు ఆస్ట్రేలియాతో జరిగిన చివరి రెండు టీ20 మ్యాచ్‌లలో తుది జట్టులో అవకాశం దక్కలేదు. మెల్‌బోర్న్‌లో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో సంజు శాంసన్‌కు నంబర్-3 స్థానంలో అవకాశం ఇవ్వగా, అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ వైఫల్యం తర్వాత నుంచే సంజును జట్టు నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు మొదలయ్యాయి.

సంజు శాంసన్ గతంలో ఓపెనర్‌గా చాలా బాగా ఆడాడు. బంగ్లాదేశ్‌పై సిరీస్ నుంచి ఓపెనింగ్ చేస్తున్న అతను 12 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలతో సహా 417 పరుగులు చేశాడు. కానీ, శుభ్‌మన్ గిల్ జట్టులోకి తిరిగి రావడంతో అతని బ్యాటింగ్ స్థానం తరచుగా మారుతూ వచ్చింది. ఆసియా కప్‌లో ఓమన్‌పై నంబర్-3లో 56 పరుగులు చేసినా ఆ తర్వాత తన ఫామ్ సరిగా లేదు.బ్రిస్బేన్‌లో జరిగిన ఐదో టీ20 మ్యాచ్ టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు బ్యాటింగ్ లైనప్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ పిచ్ 200 పరుగుల కోసం కాదని ఆటగాళ్లంతా అర్థం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో మా ప్రదర్శన బాగుంది. ద్వైపాక్షిక సిరీస్‌ను గెలవడం




ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. మేము ఎల్లప్పుడూ మంచి కాంబినేషన్‌తో ముందుకు వెళ్లాలని కోరుకుంటాము. ఇది ఒక ఫార్మాట్. ఇందులో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌లు మినహా మిగిలిన ఆటగాళ్లందరూ తమ బ్యాటింగ్ స్థానంలో ఫ్లెక్సిబిలిటీ చూపించాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు.

సూర్యకుమార్ యాదవ్ చేసిన ఈ ఫ్లెక్సిబిలిటీ వ్యాఖ్యలు సంజు శాంసన్‌ను పరోక్షంగా ఉద్దేశించినవే అని విశ్లేషకులు భావిస్తున్నారు. టెస్ట్, వన్డే జట్లలో చాలా కాలంగా చోటు దక్కని సంజు శాంసన్‌కు టీ20 జట్టు నుంచి కూడా ఉద్వాసన పలికితే, అది అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌కు దాదాపు ముగింపు కావచ్చునని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సెంచరీతో మోత మోగించిన డీజే.

భారత్ ఏ, సౌతాఫ్రికా ఏ జట్ల మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్ సంచలనం సృష్టించాడు. ఈ ఒక్క మ్యాచ్‌లోనే అతను ఏకంగా రెండు సెంచరీలు చేసి, టీమిండియా మేనేజ్‌మెంట్ దృష్టిని ఆకర్షించాడు. జట్టు కష్టాల్లో ఉన్న ప్రతిసారీ అద్భుత ప్రదర్శన చేసిన ధ్రువ్ జురెల్, రాబోయే సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు సెలక్ట్ చేసే విషయంలో తన వాదనను బలంగా వినిపించడమే కాక టీమ్‌లోని కొన్ని స్థానాలకు పెద్ద ముప్పుగా మారాడు.భారత ఏ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్.. సౌతాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. జట్టు 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో ధ్రువ్ జురెల్ 175 బంతులు ఎదుర్కొని నాటౌట్‌గా 132 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ ఏ జట్టు 255 పరుగుల గౌరవప్రదమైన స్కోరును చేరుకోగలిగింది.తొలి ఇన్నింగ్స్‌లో ఫామ్‌ను కొనసాగిస్తూ రెండో ఇన్నింగ్స్‌లో కూడా జురెల్ సెంచరీ నమోదు చేశాడు. ఈసారి కూడా భారత్ 104 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి, రిషబ్ పంత్ గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయిన తర్వాత ధ్రువ్ జురెల్ క్రీజులోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 159 బంతులను ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో సెంచరీని పూర్తి చేశాడు. ఈ క్రమంలో హర్ష్ దూబేతో కలిసి ఆరో వికెట్‌కు 184 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి, భారత్ స్కోరును 300 మార్కు దాటించాడు.సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ఎంపిక కావడానికి ముందు ధ్రువ్ జురెల్ ఆడిన ఈ రెండు కీలకమైన ఇన్నింగ్స్‌లు, జట్టులో అతని స్థానం గురించి చర్చకు దారితీశాయి. టెస్ట్ సిరీస్‌కు వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ మొదటి ప్రాధాన్యతగా ఉండడం దాదాపు ఖాయం. కానీ, అతని తాజా గాయం సమస్యలను సృష్టించే అవకాశం ఉంది.ధ్రువ్ జురెల్ ఇప్పుడు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానానికి పెద్ద ముప్పుగా మారాడు. గత సిరీస్‌లలో నితీష్ రెడ్డిని బౌలర్‌గా పెద్దగా ఉపయోగించలేదు. బ్యాటింగ్‌లో ధ్రువ్ జురెల్ చూపించిన ఈ అద్భుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకుంటే, మెరుగైన బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న ధ్రువ్ జురెల్‌ను జట్టులోకి తీసుకునేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపవచ్చు.జురెల్ బ్యాటింగ్ మాత్రమే కాదు, వికెట్ కీపర్‌గా కూడా జట్టుకు ఉపయోగకరమే. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడల్లా బాధ్యతాయుతమైన బ్యాటింగ్ చేయగలనని అతను నిరూపించుకోవడంతో సౌతాఫ్రికా పర్యటనలో అతని పాత్ర కీలకం అయ్యే అవకాశం ఉంది. ఈ ప్రదర్శన అతన్ని టెస్ట్ సిరీస్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోవడంలో సహాయపడుతుంది.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 .
email:kvp6858@gmail.com.